


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 233 పేజీలు - 08 వెల - 05/-

బుధవారం 19-08-2026


టీ కొట్టు వద్ద కిరాతకం.. బండరాయితో

తల పగులగొట్టి నరమేధం!



## బీసీ రిజర్వేషన్లపై కేసులు వేస్తే చరిత్రహీనులే:

# సీఎం హెచ్చరిక



**రాష్ట్రంలో జిల్లా ప్రజా పరిషత్‌ల సంఖ్యను 13 నుంచి 28కి పెంచాలని నిర్ణయం**

- బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరణ
- మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక ఇకపై ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహణ
- గత ప్రభుత్వం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని చంద్రబాబు విమర్శ

బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణపై ఎవరైనా కోర్టుకు వెళ్లి కేసులు వేస్తే, వారు చరిత్రహీనులుగా మిగిలిపోతారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవాలని చూసే శక్తులను ప్రజానీకం, చరిత్ర క్షమించవని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, తమ ప్రభుత్వ లక్ష్యాలను సవివరంగా ప్రకటించారు.

**కూటమి కేబినెట్ కీలక నిర్ణయాలు**

బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం రాష్ట్ర మంత్రివర్గం మూడు కీలక నిర్ణయాలు తీసుకుందని చంద్రబాబు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దీంతో పాటు, పట్టణాల్లో మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించామని, ఇది 'ఆయారాం గయారాం' రాజకీయాలకు తెరదించి, సుస్థిరమైన పాలనకు దోహదపడుతుందని వివరించారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రంలోని 28 జిల్లాలకు అనుగుణంగా 28 జిల్లా ప్రజాపరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.


**ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీలకు న్యాయం**

బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలుగుదేశం పార్టీకి ముందు, ఆ తర్వాత అని స్పష్టంగా చూడవచ్చని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తర్వాతే బీసీలకు రాజ్యాధికారం దక్కిందన్నారు. 1984లో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తుచేశారు.

## ఓటు హక్కు పై

## ఈసీ నిర్లక్ష్యం: మహేశ్ గౌడ్

**సుమారు 73 లక్షల ఓట్లు తొలగించారన్న మహేశ్ కుమార్ గౌడ్**




- ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని ఆరోపణ
- బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శ
- ఈసీని కేంద్రం పాకెట్ సంస్థగా మార్చిందంటూ వ్యాఖ్య

తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు

మిగతాది 2లో

## పాక్ సుప్రీంకోర్టు కీలక ఆదేశం.. జైలు నుంచి

# ఆసుపత్రికి ఇమ్రాన్

- పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట
- ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని ఆదేశం
- 48 గంటల్లో షిఫా ఆసుపత్రికి మార్చాలని ప్రభుత్వానికి సూచన
- జైల్లో ఉండగా కుడి కంటి చూపు చాలా తగ్గిందని లాయర్ల ఆరోపణ



పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు దేశ అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. జైలులో ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం ఇమ్రాన్‌ను తక్షణమే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత కొంతకాలంగా ఆయన కుటుంబ సభ్యులు, పీటీఐ పార్టీ నాయకులు చేస్తున్న డిమాండ్‌కు

మిగతాది 2లో

## సీఎం విజయ్ కార్యాలయం మార్పుపై

# దుమారం..



2

- సీఎం విజయ్ కార్యాలయం ఫోర్ట్ సెయింట్ జార్జ్ నుంచి నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైకి మార్పు
- రూ. 5.5 కోట్ల టెండర్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ బీజేపీ, డీఎంకే ధ్వజం
- పాలనలో పారదర్శకత లోపించిందని ఆరోపణ

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన కార్యాలయాన్ని ఫోర్ట్ సెయింట్ జార్జ్ నుంచి నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైకి మార్చాలని తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. సీఎం సిబ్బందికి సౌకర్యవంతమైన పని వాతావరణం కల్పించేందుకు ఈ మార్పు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించగా... కొత్త ఆఫీసు పనుల కోసం కేటాయించిన రూ. 5.5 కోట్ల టెండర్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ బీజేపీ, డీఎంకేలు ధ్వజమెత్తుతున్నాయి.

## వందేమాతరం అలా పాడటం

**నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి: ఖర్గే**

- వందేమాతరం వివాదంపై స్పందించిన ఖర్గే
- సోనియా, రాహుల్‌పై ఫిర్యాదును ప్రశ్నించిన ఖర్గే
- గాంధీ, నెహ్రూ పాడిన వందేమాతరమే పాడామని వివరణ
- అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్య



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వందేమాతరం వివాదంపై తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేయడాన్ని ప్రశ్నించారు. తాము పాడిన వందేమాతరం కొత్తది కాదని చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పాడినదే తామూ పాడామని స్పష్టం చేశారు. అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు.

మిగతాది 2లో

## మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా

**బదులివ్వాలి: విశాఖలో బీజేపీ శ్రేణులకు నితిన్ నబిన్ పిలుపు**



- ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని నితిన్ నబిన్ ఆరోపణ
- కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలను పదేపదే అవమానిస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ ఒక పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడని ఎద్దేవా
- యువత ఆకాంక్షలపై దృష్టి సారించాలని పార్టీ నేతలకు సూచన



దేశంలోని ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేతలు ఉపయోగిస్తున్న అనుచిత భాషపై పార్టీ శ్రేణులు సంయమనం పాటిస్తూనే, పార్టీ గౌరవానికి భంగం కలగకుండా దీటుగా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్

మిగతాది 2లో

## సీజేపీ కార్యక్రమానికి బ్రేక్..

# బీజేపీపై ఆరోపణలు

- సీజేపీ నిర్వహించాల్సిన మీట్-అప్ కార్యక్రమం హఠాత్తుగా రద్దు
- బీజేపీ ఎంత ప్రయత్నించినా తమ పోరాటం ఆగదన్న సీజేపీ
- ఒక సీజేపీ కార్యకర్త తండ్రిపై దాడి.. మృతి



2

కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోల్‌కతాలో నిర్వహించాల్సిన 'మీట్-అప్' కార్యక్రమం హఠాత్తుగా రద్దయింది. ఉత్తర కోల్‌కతాలోని భారత్ సభా హాల్ యజమానులకు బీజేపీ నాయకుల నుంచి బెదిరింపులు రావడం, అలాగే ఇతర వేదికలపై ఒత్తిడి తీసుకురావడం వల్లే ఈ కార్యక్రమాన్ని రద్దు చేయాల్సి వచ్చిందని సీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అశుతోష్ రంకా తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిస్థితులను పరిశీలించేందుకు సీజేపీ చేపట్టిన 'స్కూల్ ఠీక్ కరో' ప్రచారం నేపథ్యంలో ఈ మీట్-అప్ నిర్వహించ తలపెట్టారు.

## మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య తీవ్ర వాగ్వాదం

**గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణంపై ఎదురుదాడికి దిగిన మంత్రి**

- అభివృద్ధి పనుల జాప్యంపై మంత్రిని ప్రశ్నించిన ఎమ్మెల్యే
- కేసీఆర్ వల్లే రాష్ట్రం అప్పులపాలైందన్న జూపల్లి కృష్ణారావు



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో చోటుచేసుకున్న ఈ ఘటన, ఇరు పార్టీల మధ్య నెలకొన్న రాజకీయ వేడికి అద్దం పట్టింది.

ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్ల పంపిణీతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలో రూ. 2.50 కోట్లతో సమేల రోడ్డు, రూ. 1.50 కోట్లతో పాతగూడ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ, పనులు ఎందుకు ప్రారంభం కాలేదని మంత్రిని ప్రశ్నించారు. స్వయంగా మంత్రి ప్రారంభించిన పనులకే ఈ పరిస్థితి ఎదురైతే అభివృద్ధి ఎలా సాధ్యమని ఆమె నిలదీశారు. దీనిపై మంత్రి జూపల్లి స్పందిస్తూ, 2018 నుంచి 2023 మధ్య కాలంలో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని ఎమ్మెల్యేను ఎదురు ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం ముదిరింది. గత ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, రైతుబంధు వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని, మంత్రి వ్యాఖ్యలు సరికాదని కోవ లక్ష్మి కౌంటర్ ఇచ్చారు.

మిగతాది 2లో

# పాక్ సుప్రీంకోర్టు కీలక ఆదేశం.. జైలు నుంచి ఆసుపత్రికి ఇమ్రాన్

గత కొంతకాలంగా ఆయన కుటుంబ సభ్యులు, పీటీఐ పార్టీ నాయకులు చేస్తున్న డిమాండ్‌కు ఈ ఆదేశాలతో ముగింపు పలికింది.



పీటీఐ అధికార ప్రతినిధి నయీమ్ హైదర్ పంజుతా వెల్లడించిన వివరాల ప్రకారం.. 48 గంటల్లోగా ఇమ్రాన్ ఖాన్‌ను ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెప్టెంబర్ 16 వరకు ఆయన అక్కడే చికిత్స పొందుతారని కోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పును పీటీఐ స్వాగతించింది. "ఈ తీర్పు చాలా సంతోషకరం. ఇది ముందే జరిగి ఉంటే, ఆయన కంటి చూపు, సాధారణ ఆరోగ్యం ఇంతగా క్షీణించేవి కావు" అని పీటీఐ మరో అధికార ప్రతినిధి జుల్ఫికర్ బుఖారీ వ్యాఖ్యానించారు. వైద్యులందరూ సంతృప్తి చెందే వరకు ఆయన ఆసుపత్రిలోనే ఉండాలని ఆకాంక్షించారు. 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్, 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత పలు కేసుల్లో చిక్కుకున్నారు. 2023 ఆగస్టు నుంచి ఆయన జైలు జీవితం గడుపుతున్నారు. తనపై నమోదైన కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. జైలులో ఉన్నప్పటి నుంచి ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆయన కుమారులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. జైలులో ఉండగా ఆయన కుడి కంటి చూపు చాలా తగ్గిపోయిందని లాయర్లు కూడా తెలిపారు. 'తోషాఖానా' (ప్రభుత్వ బహుమతులు), చట్టవిరుద్ధ వివాహం వంటి పలు కేసులను ఇమ్రాన్ ఎదుర్కొంటున్నారు. కొన్ని కేసుల్లో ఆయనకు విధించిన శిక్షలపై స్టే లభించగా, మరికొన్నింటిపై అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలువురు క్రికెట్ దిగ్గజాలు ఇమ్రాన్ జైలు పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయనకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికలకు ముందు పీటీఐ పార్టీ ఎన్నికల గుర్తును రద్దు చేయడంతో ఆ పార్టీ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేయాల్సి వచ్చిన విషయం తెలిసిందే.

# మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి : విశాఖలో బీజేపీ శ్రేణులకు నితిన్ నబిన్ పిలుపు

పాటిస్తూనే, పార్టీ గౌరవానికి భంగం కలగకుండా



దీటుగా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానపరుస్తోందని నితిన్ నబిన్ విమర్శించారు. "పార్లమెంటులో ప్రతిపక్షాల తీరు, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను యావత్ దేశం గమనించింది. బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉంటారు, అయితే ప్రధానమంత్రి పట్ల ఉపయోగించిన పరుష పదజాలాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని 'పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడు' అని ఎద్దేవా చేస్తూ, ఆయన కేవలం ప్రజల దృష్టిని మళ్లించే అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత భారత్' ఆవిష్కారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్టార్టప్‌ల ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర పార్టీ ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కేసులు వేస్తే చరిత్రహీనులే: సీఎం హెచ్చరిక

కల్పించాలని కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దీంతో పాటు, పట్టణాల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించామని, ఇది 'ఆయారాం గయారాం' రాజకీయాలకు తెరదించి, సుస్థిరమైన పాలనకు దోహదపడుతుందని వివరించారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రంలోని 28 జిల్లాలకు అనుగుణంగా 28 జిల్లా ప్రజాపరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

### ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీలకు న్యాయం

బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలుగుదేశం పార్టీకి ముందు, ఆ తర్వాత అని స్పష్టంగా చూడవచ్చని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తర్వాతే బీసీలకు రాజ్యాధికారం దక్కిందన్నారు. 1984లో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితోనే తాను 1995లో ముఖ్యమంత్రిగా యాక్ట్ ఆఫ్ 5 కింద బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించానని, 2013 వరకు జరిగిన అన్ని స్థానిక ఎన్నికల్లో ఇదే కోటాను అమలు చేశామని తెలిపారు. ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, దేవేందర్ గౌడ్ వంటి ఎందరో బీసీ నేతలు టీడీపీ ద్వారానే బలమైన నాయకులుగా ఎదిగారని ఉదహరించారు. ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అదే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళు తోందని చెప్పారు.

### గత ప్రభుత్వ ద్రోహాన్ని ఎండగట్టిన సీఎం

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం బీసీలకు తీరని ద్రోహం చేసిందని చంద్రబాబు తీవ్రంగా ఆరోపించారు. 2019లో జీవో 176 తెచ్చి నాటకాలు ఆడారని, సుప్రీంకోర్టులో సరిగ్గా వాదనలు వినిపించకుండా బీసీల హక్కులను కాలరాశారని విమర్శించారు. జీవోలు 559, 560 ద్వారా 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను 24.15 శాతానికి తగ్గించి, తద్వారా సుమారు 16,800 బీసీ నాయకత్వ స్థానాలు కోల్పోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "బీసీలకు ద్రోహం చేయటంలో వాళ్లు నెంబర్ వన్" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వం బీసీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని చంద్రబాబు ఆరోపించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, కూన రవికుమార్ వంటి వారిపై అక్రమ కేసులు బనాయించి వేధించారని గుర్తుచేశారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టడం, తోట చంద్రయ్య గొంతు కోయడం, కంచర్ల జాలయ్య, నందం సుబ్బయ్య హత్యల వంటి దారుణాలను ప్రస్తావిస్తూ.. వారు సిద్ధాంతాల కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమానించారని దుయ్యబట్టారు.

బీసీల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళిక

తమ ప్రభుత్వం బీసీలకు కేవలం రిజర్వేషన్లు ఇవ్వడమే కాకుండా, వారి సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. "బీసీ అంటే వెనుకబడిన వారు కాదు, అవకాశం రాక వెనుకబడిన వారు" అని అభివర్ణించారు. రాష్ట్ర జనాభాలో 50.54 శాతంగా ఉన్న బీసీల విద్య, నైపుణ్యం, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని, వారి అద్భుతమైన నైపుణ్యాలకు టెక్నాలజీని జోడించి ప్రపంచానికి పరిచయం చేస్తామని హామీ ఇచ్చారు.

### ఎన్నికలు తక్షణావసరం

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికలు నిర్వహిస్తేనే 16వ ఆర్థిక సంఘం నుంచి గ్రామీణ ప్రాంతాలకు రూ. 2300 కోట్లు, పట్టణ ప్రాంతాలకు రూ. 1,562 కోట్ల గ్రాంట్లు వస్తాయని వివరించారు. ఇంతటి చారిత్రక సమావేశానికి వైసీపీ సభ్యులు హాజరు కాకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ చారిత్రక నిర్ణయానికి సభ ఆమోదం తెలపాలని కోరుతూ, స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు.

# పంజాబ్‌లో 'ఫేక్' లబ్ధిదారుల భాంగ్రా నృత్యం... వివాదంలో ఆప్ సర్కార్

పంజాబ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య



దినోత్సవ వేడుకల్లో సందర్భంగా చోటుచేసుకున్న ఒక ఘటన తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ ఆరోగ్య పథకం ద్వారా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకున్న లబ్ధిదారులుగా పరిచయం చేసిన కొందరు వృద్ధులు భాంగ్రా నృత్యం చేశారు. అయితే, వారు అసలైన లబ్ధిదారులు కాదని, ఆరోగ్య శాఖకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులని వెల్లడి కావడంతో ప్రతిపక్షాలు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించాయి.

ఫిరోజ్‌పూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వేడుకల్లో భాగంగా ఆరోగ్య శాఖ శకటం ప్రదర్శన సమయంలో ఐదుగురు వ్యక్తులు ఉత్సాహంగా భాంగ్రా నృత్యం చేశారు. 'ముఖ్యమంత్రి సేహత్ యోజన' కింద వీరు విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకున్నారని వేదికపై నుంచి ప్రకటించారు. కానీ, ఆ తర్వాత అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నృత్యం చేసిన ఐదుగురు వ్యక్తులు ఆరోగ్య శాఖలో డ్రైవర్లు, వర్కర్లుగా పనిచేసి పదవీ విరమణ పొందినవారని తెలిసింది. వారిలో ఒకరు మీడియాతో మాట్లాడుతూ, "మాకు నృత్యం చేయమని చెప్పారు. నాకు మోకాలి ఆపరేషన్ జరగలేదు. మిగతా వారి గురించి నాకు తెలియదు" అని స్పష్టం చేశారు.

ఈ వివాదంపై ఫిరోజ్‌పూర్ సివిల్ సర్జన్ డాక్టర్ మీనాక్షి ధింగ్రా స్పందిస్తూ, ఇది కేవలం పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన సంకేతాత్మక (సింబాలిక్) ప్రదర్శన మాత్రమేనని వివరణ ఇచ్చారు. అసలైన రోగుల వివరాలను గోప్యంగా ఉంచాలనే ఉద్దేశంతోనే ఈ విధంగా చేశామని ఆమె పేర్కొన్నారు.

ఈ ఘటనపై కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ పార్టీలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. ఇది పూర్తిగా ప్రభుత్వ ప్రచార ఆర్భాటమని, ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించాయి. రాజకీయ ప్రయోజనాల కోసం వృద్ధులను వాడుకోవడం శోచనీయమని కాంగ్రెస్ నేత పర్గత్ సింగ్ విమర్శించారు. పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ, ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆరోగ్య మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అకాలీదళ్ నేత బిక్రమ్ సింగ్ మజిథియా దీనిని 'అబద్ధాల ప్రదర్శన'గా అభివర్ణించారు.

## భోగాపురం వెళ్లాల్సిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం సాయంత్రం బాంబు బెదిరింపు కలకలం రేపింది. ఇక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం వెళ్లాల్సిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాశ్రయ అధికారులు అప్రమత్తమయ్యారు. విమానంలో బాంబు అమర్చినట్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందడంతో భద్రతా సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగారు. ఈ బెదిరింపు నేపథ్యంలో, విమానాశ్రయ భద్రతా బాధ్యతలు పర్యవేక్షిస్తున్న సీఐఎస్ఎఫ్ బలగాలు వెంటనే తనిఖీలు ప్రారంభించాయి. ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించి, విమానాన్ని క్షుణ్ణంగా సోదా చేశారు. విమానాశ్రయ ప్రాంగణంలోనూ భద్రతను కట్టుదిట్టం చేసి, విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మరోవైపు, ఈ బాంబు బెదిరింపు ఈ-మెయిల్ ఎక్కడి




నుంచి వచ్చిందనే కోణంలో నిఘా వర్గాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.

# ఓటు హక్కుపై ఈసీ నిర్లక్ష్యం: మహేశ్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని, ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలాంటి పక్కా కారణాలు లేకుండా సుమారు 73 లక్షల ఓట్లను తొలగించారని, మరో 92 లక్షల ఓట్లను అనుమానిత జాబితాలో చేర్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల మార్పుల వల్ల తలెత్తిన సాంకేతిక సమస్యలు ఈ గందరగోళానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీల తరహాలోనే ఎన్నికల సంఘాన్ని కూడా తన 'పాకెట్ సంస్థ'గా మార్చుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## వందేమాతరం అలా పాడటం నేరమైతే..
# గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి: ఖర్గే

(మొదటి పేజీ తరువాయి)

జవహర్‌లాల్ నెహ్రూ పాడినదే తామూ పాడామని స్పష్టం చేశారు. అది నేరమైతే వారిపైనా



కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం ఆలాపనపై వివాదం మొదలైంది. ఖర్గే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత వందేమాతరం ఆలపించారు. అయితే పార్టీ నిర్ణయం ప్రకారం తొలి రెండు చరణాలతో ముగించాల్సిన గేయాన్ని పూర్తిగా ఆలపించారు. గాయకులు కొనసాగించడాన్ని సోనియా గాంధీ గమనించి వారిని ఆపేందుకు ప్రయత్నించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందింది. వందేమాతరం ఆలాపనను అడ్డుకునేందుకు ప్రయత్నించారంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదుదారు కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. గత 18 ఏళ్లుగా కాంగ్రెస్ పాడుతున్న వందేమాతరం గీతాన్నే తాజాగా కూడా ఆలపించామని చెప్పారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే గేయాన్ని ఆలపించిందని గుర్తుచేశారు. వందేమాతరం విషయంలో కాంగ్రెస్ ఎప్పుడో తీర్మానం చేసిందని ఖర్గే తెలిపారు. భవిష్యత్తులో మరో ప్రభుత్వం వస్తే, వారు ఏ నిర్ణయం తీసుకుంటే అది అందరూ పాటించాలా? అని ప్రశ్నించారు.

# సీఎం విజయ్ కార్యాలయం మార్పుపై దుమారం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారంపై బీజేపీ నాయకుడు కేశవన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొత్త ఆఫీస్ పనులు ఇప్పటికే ప్రారంభమైన నెల తర్వాత, ఎలాంటి ఆన్‌లైన్ విధానం అనుసరించకుండా రూ. 5.5 కోట్ల టెండర్‌ను విడుదల చేశారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వచ్చి కేవలం 100 రోజులు కూడా కాకముందే పాలనలో పారదర్శకత లోపించిందని, నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కేటాయించడంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మరోవైపు, డీఎంకే ఎమ్మెల్యే ఈవీ వేలు స్పందిస్తూ.. సీఎం తన కార్యాలయాన్ని మార్చుకోవడం ఆయన వ్యక్తిగత విషయమని, అయితే ప్రజాధనంతో ముడిపడి ఉన్న టెండర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న వార్తలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. అయితే, ఈ అవినీతి ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి కేవలం 100 చదరపు అడుగుల స్థలం కూడా లేదని, వారికి మెరుగైన పని వాతావరణం కల్పించేందుకే ఈ తాత్కాలిక మార్పు చేపట్టామని వివరించారు. ఈ పనులకు సంబంధించి టెండర్లలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఆయన తేల్చిచెప్పారు.

# సీజేపీ కార్యక్రమానికి బ్రేక్.. బీజేపీపై ఆరోపణలు

ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి బీజేపీ ఎంత ప్రయత్నించినా, తమ పోరాటం ఆగదని, బెంగాల్‌లోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై తాము నిరంతరం నిలదీస్తూనే ఉంటామని రంకా స్పష్టం చేశారు. అయితే, భారత్ సభా హాల్ నిర్వాహకులు మాత్రం సీజేపీ ముందస్తుగా హాల్ బుక్ చేసుకోలేదని, అందువల్లే వేదిక కేటాయించలేదని వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్‌లోని బంకురా జిల్లాలో 'స్కూల్ ఠీక్ కరో' ప్రచారంలో పాల్గొన్న ఒక సీజేపీ కార్యకర్త తండ్రిపై దాడి జరిగి, ఆయన మరణించిన ఘటన ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో కోల్‌కతా వేదికగా జరగాల్సిన మీట్-అప్ రద్దు కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# వందేమాతరం అంటే నాటి బ్రిటీష్ పాలకులకు, నేటి కాంగ్రెస్‌కే భయం: బండి సంజయ్

వందేమాతరం గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వందేమాతరం అనగానే ఒకప్పుడు బ్రిటీష్ పాలకులకు ఏ విధమైన భయం కలిగేదో, నేడు కాంగ్రెస్ పార్టీకి సైతం అదే భయం పట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విషయంలో నాటి బ్రిటిష్ పాలకులకు, నేటి కాంగ్రెస్ నాయకులకు మధ్య పెద్దగా వ్యత్యాసం కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేల వైఖరి చూసి దేశ ప్రజలంతా విస్మయం చెందుతున్నారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వందేమాతరం గీతాలాపనను నిరోధించడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. దేశంలో కేవలం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ రెండు పార్టీలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో దేశ ప్రజల్లో స్ఫూర్తిని రగిల్చిన ఈ గీతం పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరికాదని బండి సంజయ్ హితవు పలికారు.


# పబ్లిక్ నోటీస్.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా S. Madhukumar S/o LaksmannaH-NO-2/72 sakunala village, orvakal (Mandal), kurnool (dist.) 03-08-2026 కర్నూల్ నుండి ఓర్వకలు కు వస్తుండగా ఆర్టీసీ బస్సులో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రమాదవశాత్తు పోగొట్టుకున్నాను. నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ SRO జారీ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్ 808/2003 మరియు లింక్ డాక్యుమెంట్ నెంబర్ 631/86 గల రిజిస్ట్రేషన్ పత్రాలు ఎవరికైనా దొరికిన యడల ఈ కింది అడ్రస్ కు మరియు మొబైల్ నెం :6303205264 అంద చేయగలరు. మరియు దీనిపై జరుగు క్రయవిక్రయాలు చెల్లనిరవని తెలియజేయడమైనది

## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి వారిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు ఎస్పీ.



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. ఓర్వకల్లు మండలంలోని కర్నూ లు డ్రోన్ సిటీలో నిర్వహించనున్న ఏపీ డ్రోన్ పరిశ్రమ సీఈఓల రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు కర్నూలు – ఓర్వకల్లు విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి వర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు వారిని మంగళవారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎస్పీ కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## చీర్యాలలో దుమ్మురేపిన పాపన్నగౌడ్ జయంతి వేడుకలు!

పల్లె వెలుగు దినపత్రిక. కీసర: మేడ్చల్ జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామంలో వీరుడు,





ధీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. శివలింగాల. వెంకటేష్ గౌడ. సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కులస్తులు. భారీగా తరలివచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తి.. నేటి తరానికి ఆదర్శం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఆయన ధైర్యం, తెగువ, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాపన్నగౌడ్ ఆశయాలు చిరస్మరణీయం.. ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకం అని అన్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన జయంతి వేడుకలు యువతలో ఉత్సాహాన్ని నింపాయి...

## మెగా యూత్ ఫోర్స్ కార్యవర్గ సభ్యుడిగా మల్లేష్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 18: శ్రీశైలం నియోజకవర్గం లో మెగా యూత్ ఫోర్సులో జన సేనాని మల్లేష్ స్థానం లభించింది. నియోజకవర్గంలో కన్వీనర్ తో పాటు ఇద్దరు జాయింట్ కన్వీనర్లను నలుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఒక స్పోర్క్ పర్సన్ ను మెగా యూత్ ఫోర్స్ నియమించింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు మల్లేశ్వరయ్య ( మల్లేష్)ను ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించారు. తనకు ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా స్థానం కల్పించినందుకు మెగా యూత్ ఫోర్సు కు, మెగా కుటుంబానికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గవర్నర్ కోట ఎమ్మెల్సీ అభ్యర్థి గా వడ్డెర దళవాయి రమాదేవి..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా వడ్డెర నాయకులు బివిఎన్ రాజు..
ఆంధ్రప్రదేశ్ లో గవర్నర్ కోటలో ఖాళీ అయినా రెండు ఎమ్మెల్సీ స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎస్సి(మాదిగఊ వర్ల రామయ్య గారు, బిసిటవడ్డెరఊ సామజిక వర్గానికి చెందిన దళవాయ రమాదేవి గారి పేర్లను ప్రకటించిన టీడీపీ అధిష్టానం. ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి,రాష్ట్ర టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సార్ గారికి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి వడ్డెర్లను గుర్తించి,మా సామజిక వర్గానికి రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పినమాట ప్రకారంగా గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ స్థానం కల్పించిన టీడీపీ పార్టీ అధిష్టానకి వడ్డెర కులబందుల అందరి తరుపున ధన్యవాదములు తెలుపుతు, పార్టీ కోసం నిజాయితీ గా కష్టపడే కార్యకర్తలను పార్టీ ఎపుడు గుర్తుపెట్టుకుంటదని, వారి కష్టాన్ని గుర్తించి, వారికి ఎల్లపుడు అండగా ఉంటుందని మరోసారి తెలుగుదేశం పార్టీ నిరూపించుకుందని వడ్డెర జిల్లా నాయకుడు, పాణ్యం నియోజకవర్గం ఐటీడీపి ఉపాధ్యక్షులు బివిఎన్ రాజు టఅధ్యక్షులు,అఖిల భారత ఒడ్డె ఓబన్న సేవాసమితి, నంద్యాల జిల్లా.ఊ అన్నారు.

# మున్సిపాలిటీ వారిగా ఫొటో, ఓటర్ల జాబితా ప్రచురణకు సన్నద్ధత ఉండాలి.

**● గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల పరిశీలన మరియు ప్రచురణ కార్యక్రమం పూర్తి చేయాలి. ● జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలి. ● పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ● జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మునిసిపాలిటీ వారిగా వారీగా ఫొటో ఓటర్ల జాబితాల ప్రచురణకు అవసరమైన సన్నద్ధత చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ఆరు నియోజకవర్గ మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ లోనే కలెక్టర్ ఛాంబర్ నందు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ, త్రాగునీటి సరఫరా కొరకు చేపట్టవలసిన చర్యలు, పరిశుభ్రత పై జెడ్పి సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని లలితా బాయి, ఆరు మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు అన్ని మున్సిపాలిటీలో వార్డుల వారీగా ఫోటో, ఓటర్ల జాబితాను సిద్ధం చేసి 03-09-26 వ తేదీన సంబంధిత కార్యాలయాల్లో ప్రచురించాలని ఆదేశించారు.
గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల పరిశీలన మరియు ప్రచురణ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు కార్యక్రమం 18.08.2026 నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు.
జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో తాగునీటి సరఫరాపై మందస్తు చర్యలు తీసుకొని ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, కాలువలు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా చూడాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో పగడ్బందీగా చేపట్టాలని స్వచ్ఛతపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి.

# ఏఐటియుసి నంద్యాల సిటీ కమిటీ డిమాండ్.

**☛కార్మికుల హక్కులను కాలరాస్తున్నటువంటి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం.**

**☛ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏఐటియుసి నంద్యాల సిటీ అధ్యక్ష,కార్యదర్శులు డి. శ్రీనివాసులు, ధనుంజయ్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అన్ని రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేసి, కార్మిక వర్గానికి న్యాయం చేయాలని నంద్యాల జిల్లా డి ఆర్ ఓ రామ్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన ఏఐటియుసి నంద్యాల సిటీ నాయకత్వం.
ఈ సందర్బంగా ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీనివాసులు, ధనుంజయ్ మాట్లాడుతూ కార్మికులందరికి కనీస వేతనం 26,000 కచ్చితంగా ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని, మున్సిపాలిటీలలో పని చేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని,మున్సిపాలిటీలో పని చేస్తూ రిటైర్ అయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పబ్లిక్ టాయిలెట్స్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సఫాయి కార్మిక చట్టం ప్రకారం కనీస వేతనం ఇచ్చి, వారికి ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 50 సంవత్సరాలు పూర్తి అయ్యాయని నెపంతో నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో పద్మావతి ఏజెన్సీ తొలగించినటువంటి మెడికల్ శానిటేషన్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, అధిక చలానాల నుంచి విముక్తి కల్పించాలని,ఆటో కార్మికుల పై అధికారుల వేధింపులు ఆపాలని,ఆటో కార్మికులకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టి ఆటో కాలనీలను ఏర్పాటు చేయాలని ఆశ, అంగన్వాడి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ అధికారుల వేధింపులు ఆపాలని ,రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని,మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేసి,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని అన్నారు . స్కూల్ ఆయాలుగా విధులు నిర్వహిస్తున్న వారికి 25 వేల జీతం ఇవ్వాలి. పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను తక్షణమే చెల్లించాలని ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలాని నంద్యాల డి ఆర్ ఓ రామ్ నాయక్ కి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు కార్మికులందరినీ ఏకతాటిపైకి తెచ్చి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

# ఈనెల 22, 23వ తేదీలలో నంద్యాలలో ప్రధమ రాయలసీమ జోనల్ తైక్వాండో పోటీలు.

**☛రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహణ.**

**☛పోటీల పోస్టర్స్ ఆవిష్కరించిన కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కార్యదర్శి రియాజ్.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఉమ్మడి కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22,23వ తేదీలలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ప్రధమ రాయలసీమ జోనల్ స్థాయి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ క్రీడా పోటీలు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. టి . చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి సర్దార్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా మంగళవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్స్ ను ఉమ్మడి కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్,అంతర్జాతీయ లయన్స్ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, పోటీల నిర్వాహక కార్యదర్శి రియాజ్, కోచ్ లు బాలకృష్ణ, షానవాజ్ లతో కలసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో తైక్వాండో క్రీడ ఒలింపిక్స్ లో గుర్తింపు పొందిన క్రీడ అన్నారు. తైక్వాండో లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు టోర్నమెంట్ లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులు సాధించాలని కోరారు. టోర్నమెంట్ లో పాల్గొనడం ద్వారా తమ ప్రావీణ్యాన్ని మెరుగు పరుచుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. 23వ తేదీ ఆదివారం సాయంత్రం విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

# నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా అందరూ పనిచేయాలి.




- ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లను ఉపయోగించి నేర నియంత్రణకు చర్యలు తీసుకోవాలి..
- రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..
- ప్రజల రక్షణ భద్రతే ధ్యేయంగా విధులు నిర్వహించాలి..


● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నేడు నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ల వారీగా జిల్లా ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఎన్ఫోర్స్మెంట్‌పై ప్రత్యేక దృష్టి ఉంచి డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

భౌతికదాడులు జరిగిన సందర్భాల్లో నేర స్వభావాన్ని బట్టి చట్టపరమైన చర్యలు చేపట్టి, అవసరమైన సందర్భాల్లో తప్పనిసరిగా రిమాండ్ విధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని స్పష్టం చేశారు.





ప్రభుత్వం నేరాల నియంత్రణ కోసం రూపొందించిన టెక్నికల్ పోలీస్ యాప్స్ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. సాంకేతికతను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని నేరాలను గణనీయంగా తగ్గించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వృత్తి పనిలో నిరంతరం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, కొత్త చట్టాలు, దర్యాప్తులో కొత్త విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

***ప్రాపర్టీ నేరాలు జరగకుండా ప్రతి అధికారి తమ పరిధిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిఘా పెంచాలని సూచించారు.***

పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో తరచూ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని, ఎందుకరకు అవసరమైతే డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, మరియు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే విధంగా నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎలాంటి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించి, అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్క అధికారి మరియు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఎన్ఫోర్స్మెంట్ చర్యలతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకుని, నేర నియంత్రణలో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు.

***నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశించారు.***

***ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్. ఖాదర్ భాషా , నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, డోన్ డిఎస్పీ శ్రీనివాస్, ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్, ఆళ్లగడ్డ డిఎస్పీ శ్రీనివాసరావు, జిల్లాలోని స్టేషన్ హౌస్ అధికారులు పాల్గొన్నారు.***

## జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు: పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి



పోరుమామిళ్ల, ఆగస్టు 18 (పల్లె వెలుగు ): వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మాజీ ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

శాసనమండలిలో డీఎస్సీ నియామకాల్లో అవకతవకలపై సమాధానం చెప్పకుండా అధికార పక్ష నేతలు ఇతర అంశాలను ప్రస్తావిస్తూ మాట్లాడటం చూస్తుంటే, డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయనే అనుమానాలు మరింత బలపడుతున్నాయని ఆయన అన్నారు.

డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని బాధిత అభ్యర్థి, ఆర్చేరి గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్య ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి సవాల్ చేశారని తెలిపారు. అక్రమాలను నిరూపిస్తానని బాధిత అభ్యర్థి స్పష్టం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై కూడా నాగార్జున్ రెడ్డి స్పందించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే వివేకానందరెడ్డి హత్య జరిగిందని, అప్పట్లో అసలైన దోషులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో, కేంద్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఇప్పటికైనా అసలైన దోషులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వివేకానందరెడ్డి బతికి ఉంటే వైఎస్సార్‌సీపీకి బలమైన నాయకుడిగా ఉండేవారని, ఆయన హత్యతో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జగన్‌పై 'గొడ్డలి పార్టీ' వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

అదేవిధంగా ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అధికారం చేజిక్కించుకున్న చరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసని నాగార్జున్ రెడ్డి అన్నారు. 'వెన్నుపోటు పార్టీ' ఎవరిదో, 'గొడ్డలి పార్టీ' ఎవరిదో ప్రజలందరికీ తెలుసని ఘాటుగా వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి పేర్కొన్నారు.

## సొంత నిధులతో పాఠశాలలో మౌలిక వసతులు



పోరుమామిళ్ల, ఆగస్టు 18: (పల్లె వెలుగు)మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పోరుమామిళ్ల మెయిన్ పాఠశాలకు గత సంవత్సరం జరిగిన బదిలీలలో వచ్చిన ఉపాధ్యాయుడు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి పాఠశాలకు అత్యవసరమైన మౌలిక వసతులను తన సొంత నిధులు 30000 వరకు ఖర్చు చేసి హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్, కుళాయిలు, గ్రౌండ్ లెవెలింగ్ కోసం, ఇంకుడు గుంత కొరకు ఖర్చు చేయడం జరిగింది. పాఠశాలలో గ్రీనరీ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే దాతల సహాయంతో 17000 తో సౌండ్ సిస్టం మరియు 15000 లతో బీరువా మరియు కుర్చీలు పాఠశాలకు సమకూర్చటం జరిగినది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయురాలు కల్లూరి మాధవి గార్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి చక్కని విద్యను అందించడంతోపాటు పాఠశాల మౌలిక అవసరాలలో భాగస్వామి అవ్వడమే కాకుండా, తన మిత్ర బృందం ద్వారా పాఠశాలకు కావలసిన వసతులు సమకూర్చినందులకు దాతలను మరియు పాఠశాల ఉపాధ్యాయుడు వెంకట రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.

## ఆళ్లగడ్డలో వైయస్సార్ విగ్రహానికి నల్ల రంగు వేయడానికి

- మాజీ ఎమ్మెల్యే గంగుల నానికి
- ఎలాంటి సంబంధం లేదు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్
- పలచాని మల్లికార్జున రెడ్డి



ఆళ్లగడ్డ, ప్రతినిధి ఆగస్టు 18 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నల్ల రంగు పూసిన విషయంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి (గంగుల నాని) కి ఎలాంటి సంబంధం లేదని ఆళ్లగడ్డ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మల్లికార్జున రెడ్డి స్పష్టం చేశారు. ఆయన మంగళవారం ఆళ్లగడ్డలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిద్ధం రెడ్డి రమణారెడ్డి తమ కుటుంబ సమస్యలను పార్టీకి ఆపాదించే ప్రయత్నంలో విగ్రహానికి రంగు వేసినట్లు ఆరోపించారు. సిద్ధం రెడ్డి అక్కిరెడ్డిది ఉయ్యాలవాడ మండలం రూపనగుడి గ్రామం కాదా ఆయనకు భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు1990కి ముందు సిద్దంరెడ్డి అక్కిరెడ్డి రూపనగుడిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఆళ్లగడ్డ వ్యవసాయమార్కెట్ యార్డు మాజీ చైర్మన్ స్వర్గీయ పలచానిబాలిరెడ్డి స్వంత అక్క భర్త అక్కిరెడ్డి అని తెలియేజేశారు. 1990కి ముందు అక్కిరెడ్డి పెద్ద కుమారుడు భాస్కరరెడ్డి వ్యవసాయంలో పలచానిబాలిరెడ్డికి చేదోడు వాదోడుగా ఉండే వారన్నారు. 1991లో పలచానిబాలిరెడ్డి. సిద్ధంరెడ్డి అక్కిరెడ్డి, ఇంజేటిరంగేశ్వరరెడ్డి. కానాల చిన్ననాగిరెడ్డిలు నలుగురు కలిసి ఒక వ్యాపార సంస్థ ఏర్పాటుచేసుకున్నారన్నారు. పలచానిబాలిరెడ్డి ఇంటిలో చాలా రోజులుగా సిద్ధంరెడ్డి భాస్కరరెడ్డి ఉండటంతో ఆయన తండ్రి సిద్దంరెడ్డి అక్కిరెడ్డి ఖాళీగా ఉన్నారని 1991లో సిద్దంరెడ్డి అక్కిరెడ్డిని వ్యాపారంలో భాగస్వామిగా చేర్చుకున్నారన్నారు. వ్యాపారంలో ఒకరిగా చేర్చుకోవడం వల్ల 1991 నుంచి2018 వరకు ఒకటిగా ఉండి 2018లో వ్యాపారంలో నలుగురు విడిపోయారన్నారు. ఈ క్రమంలో సిద్ధంరెడ్డి అక్కిరెడ్డికి సంబంధించిన ఆస్తులకు పలచానిబాలిరెడ్డి కుమారులు వారికి సంబంధించిన ఆస్తులు వ్యాపార సంస్థలు విభజించిన ప్రకారం ఎవరి వాటా ఎవరికి వారికి రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. సిద్దంరెడ్డి అక్కిరెడ్డికి రావాల్సిన వాటాను వారికి రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. ఇలా నలుగురు వ్యాపారపరంగా విడిపోయి ఎవరి వాటాను వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఇదిలా ఉండగా2020 మంచి సిద్ధంరెడ్డి అక్కిరెడ్డి చిన్నకుమారుడు సిద్దంరెడ్డిరమణారెడ్డికి తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆయన చదువుకునే సమయం నుంచి ఆయన తండ్రికి, ఇంటిలో కుటుంబసభ్యులకు కనిపించలేదన్నారు. బెంగళూరులో చదువుకుని ఉద్యోగం పొంది ఏరోజు కుటుంబాన్ని పట్టించుకోలేదన్నారు. ఈ పరిస్థితుల్లో భాస్కరరెడ్డి కుటుంబానికి అన్నితానై వ్యవహరించారన్నారు. భాస్కరరెడ్డిపై ఆధారపడిన పెద్దాయన అక్కిరెడ్డి తాను భాస్కరరెడ్డి వద్ద ఉన్నందున తనకు చెందిన ఆస్తులన్నీ భాస్కరరెడ్డికి చెందుతాయని తెలపగా2021లో రమణారెడ్డి కోర్టులో తమపై కేసు వేయగా కౌంటర్ దాఖలు చేశామన్నారు. ఈ క్రమంలో సిద్ధంరెడ్డి అక్కిరెడ్డి కేసుకు సంబంధించి వివరణ ఇచ్చారన్నారు. కేవిట్ కు తాము ఇచ్చిన సమాధానం తప్పు అయితే కోర్టు ఊరక ఉంటుందా అన్ని ప్రశ్నించారు. 2020 మంచి నేటివరకు సామాజిక మాధ్యమాల ద్వారా తమను ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. తాము ఇప్పటివరకు రమణారెడ్డికి సంబంధించి ఏమి మాట్లాడలేదన్నారు. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి డాక్యుమెంట్లతో సహా ఆధారాలు చూపించేందుకు సిద్ధమన్నారు. ఈ అంశం పై పోలీస్ స్టేషన్లలో తమపై ఎలాంటి కేసులు లేవని స్పష్టం చేశారు. ఆళ్లగడ్డలో వైఎస్ఆర్ విగ్రహానికి నల్లరంగు పూయడం, అంతకు ముందు జరిగిన ఆస్తివ్యవహారాలు, తదితర ఘటనలపై గంగుల బ్రిజేంద్రారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. తాము నలుగురు భాగస్తులు కలిసికట్టుగా ఆస్తిని పంచుకున్నారని. వైకాపా పార్టీని, గంగుల బ్రిజేంద్రారెడ్డిని ఎందుకు వివాదాల్లోకి లాగుతున్నారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలచాని లోకేశ్వర్ రెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి ఆగస్టు 18 :-- బేతంచెర్ల పట్టణం లోని రైతు సంఘం




కార్యాలయం నందు సిహెచ్.మద్దిలేటి స్వామి అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలోఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.లంకా సుబ్బరాయుడు,ఎపి. రైతు సంఘం బేతంచెర్ల మండల కార్యదర్శి ఉ జిల్లా సహాయ కార్యదర్శి పి.రామ మోహన్ లు మాట్లాడుతూ బేతంచెర్ల మండలంలోని అన్ని గ్రామాలలోవిత్తనాలు వేసి నప్పటినుండి ఇప్పటి వరకు కూడాసరైన వర్షాలు లేక,వేసిన పంటలుఎండిపోతున్నాయి.ఇప్పటికే కంది,కొర్ర,ఆముదము, సజ్జ,పంటలు పూర్తిగా ఎండిపోయి కరువు తాండవిస్తుంది.పశువులకు మేపులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎలినీనో ప్రభావంతో మండలంలో లోటు వర్షపాతం నమోదయింది. ఇప్పటికైనా ప్రభుత్వంవెంటనే అధికారులతో సర్వే చేయించి, బేతంచెర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి,రైతులకు ఆర్థిక సహాయం అందించవలెనని రుణాలు మాఫీ చేయాలని, పశుగ్రాసలు ఏర్పాటు చేసి సబ్సిడీ కింద రైతులకు అందివ్వాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గాజులపల్లెలో ఉచిత వైద్య శిబిరం



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె మెట్టలో డాక్టర్ భూమా నరసింహారెడ్డి ప్రథమ చికిత్స కేంద్రంలో డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామంలోని ప్రజలు పాల్గొని హెచ్ బీఏ 1సి, ఆర్బీఎస్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వివాహ వార్షికోత్సవం..

## సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన రమణారెడ్డి దంపతులు

కలసపాడు, ఆగస్టు 18: (పల్లె వెలుగు)వివాహ వార్షికోత్సవాన్ని ఆర్భాటంగా కాకుండా సేవా



కార్యక్రమాలతో జరుపుకుంటూ తెల్లపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత గూడపురెడ్డి రమణారెడ్డి దంపతులు ఆదర్శంగా నిలిచారు. తమ రెండవ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం స్థానికులు, గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి దంపతులు మాట్లాడుతూ.. వివాహ వార్షికోత్సవాలు, జన్మదిన వేడుకలు వంటి శుభకార్యాలను సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించినప్పుడే వాటికి నిజమైన అర్థం ఉంటుందని అన్నారు. నలుగురికి సాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రమణారెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాభావం వేధిస్తోంది.. పంటలను కాపాడుకోండి!

**-పంటల రక్షణపై రైతులకు అవగాహన -మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**

హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 18మండలంలోని హెబ్బటం, లింగదహళ్లి రైతు సేవా







కేంద్రాల పరిధిలో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు పంటల సాగు, పంటల బీమా, వర్షాభావ పరిస్థితుల్లో పంటల రక్షణపై అవగాహన కల్పించారు. ఖరీఫ్--2026లో పంటలు సాగు చేసిన రైతులు, పంటల బీమా చెల్లించిన రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఆగస్టు 31లోపు ఈ-క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో సుమారు నెల రోజులుగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంటలను రక్షించుకునేందుకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని రైతులు అవలంబించాలని సూచించారు. చిరుధాన్యాలు, పప్పుదినుసులు, నూనెగింజలు తదితర 36 రకాల విత్తనాలను జీవామృతంతో శుద్ధి చేసి మట్టి, బూడిదలో కలిపి పొలాల్లో చల్లుకోవడం ద్వారా వర్షాలు పడినప్పుడు అవి మొలకెత్తి ప్రధాన పంటకు రక్షణ కల్పిస్తాయని వివరించారు. ఈ విధానం వల్ల నేలలో తేమ నిల్వ ఉండటంతో పాటు భూసారం మెరుగుపడుతుందని తెలిపారు.

అలాగే వర్షాధార, మెట్ట ప్రాంతాల్లో రైతులు మిశ్రమ పంటలు, రక్షణ పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయంతో పాటు పంటలకు రక్షణ పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విరూపాక్షి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది గురుస్వామి, మురహరి, రైతులు పాల్గొన్నారు.

# ఆగస్టు 22వ తేదీ న నంద్యాల జిల్లాస్థాయి చెస్ పోటీలు.

**☛12 వివిధ వయసు కేటగిరీలలో వేరు వేరు గా పోటీలు.**

**☛వేదిక: ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న అచీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల .**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎన్ ఆర్ జి ఎస్ అకాడమీ నిర్వహణలో ఈనెల 22వ తేదీన నంద్యాల ఎన్జీవోస్ కాలనీలో ఉన్న అచీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలు 12 వివిధ వయసు విభాగాల్లో వేరువేరుగా జరుగుతాయని తెలిపారు. టోర్నమెంట్ కోఆర్డినేటర్ గా అచీవర్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ వ్యవహరిస్తారని అన్నారు. జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్క క్యాటగిరి లో 10 ప్రైజ్ ల చొప్పున మొత్తం 120 ప్రైజ్ లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులు ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 21 వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9010451585 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# నెక్లెస్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: నెక్లెస్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తానే నిర్ణయించుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీ నేతలు తనను కోరారని, వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో.. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని సీఎం అన్నారు. పాపన్న పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. "ఇది బహుజనుల తెలంగాణ.. ఇది ఇందిరమ్మ పాలన. సామాజిక న్యాయం, సమాన అవకాశాలను కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని రేవంత్ రెడ్డి అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు

# ఏపిజేయు జర్నలిస్టు యూనియన్(ఏపీజేయు) రాష్ట్ర కార్యదర్శిగా

## నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక .



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాయలసీమ జిల్లాలలో ఏపి జేయు ను మరింత బలోపేతం చేస్తాం --- రాష్ట్ర కార్యదర్శి నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశాన్ని విజయవాడ పట్టణంలోని ఏపిజేయు రాష్ట్ర కార్యాలయం లో ఏపిజేయు వ్యవస్థాపకులు శ్రీపల్లి సిద్ధార్థ, రాష్ట్ర అధ్యక్షులు కాకమాను వెంకట వేణు, ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు నా మీద ఎంతో నమ్మకం తో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్(ఏపీజేయు) రాష్ట్ర కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడంజరిగిందన్నారు .

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గా నందవరం శ్రీనివాసులు మాట్లాడుతూ,ఏపీ జేయు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పల్లి సిద్ధార్థ , రాష్ట్ర అధ్యక్షులు కాకమాను వెంకట వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదం శెట్టి శేఖర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కొమ్మోజు రమేష్, రాష్ట్ర కార్యదర్శి భగవాన్ కు హృదయ పూర్వక కృతజ్ఞత అ బి. న ం ద ́ న ల న ం తె లి య ం జే న్త న్నా న ని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర కమిటీ సభ్యులందరి సహకారంతో రాయలసీమ జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) ను మరింత బలోపేతం చేస్తానని, యూనియన్ లో సభ్యత్వాల నమోదు తో అభివృద్ధికి తనవంతు గా కృషి చేస్తానని తెలియజేసారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ (ఏపీ జేయు) లో ఉన్నటువంటి జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేసినందుకు నావంతు కృషి చేస్తానని అన్నారు . ఏపీ జేయు యూనియన్ లో నేను జిల్లా అధ్యక్షుడిగా,రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, పనిచేసిన అనుభవంతో ఇప్పుడుమళ్ళీ నూతనంగా,రాష్ట్రకార్యదర్శిగా ఎంపిక కావడం జరిగిందని,నేను రాష్ట్ర కార్యదర్శి పదవిలో కొనసాగుతానని కలలో కూడా ఊహించలేదని తెలిపారు . కానీ ఏపీజేయు యూనియన్ అభివృద్ధి ని చూసి ఓర్వలేక కొందరు దుష్టశక్తులు ఏపీజేయు యూనియన్ నంద్యాల జిల్లా సభ్యులను విడగొట్టేందుకు దుష్టశక్తులు ప్రయోగిస్తున్నారని, అలాంటి ఉడత బెదిరింపులకు నేను ఎప్పుడు భయపడనని రాబోయే రోజుల్లో ఇంకా తాలూకా కమిటీలను కూడా వేసి మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు. ఎవరైనా సాటి జర్నలిస్టులకు సహాయం చేయవచ్చు గాని,వారిని చెడగొట్టడం మంచిది కాదు అని, ఇది జర్నలిస్టులో ఐక్యతను దెబ్బతీసేదిగా ఉంటుందన్నారు. నంద్యాల జిల్లాలో కొత్తగా ఎన్ని యూనియిన్ లు వచ్చిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజే యు) ఎప్పుడు ముందడుగు లోనే ఉంటుందని తెలిపారు.

అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాల మేరకు కర్నూలు, కడప, తిరుపతి, అన్నమయ్య, అనంతపురం, సత్య సాయి, చిత్తూరు, మదనపల్లి జిల్లాలలో ఏపి జేయు యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వాలు చేయించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల జిల్లాలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు,రాష్ట్రంలో 50 సం.లు దాటిన పాత్రికేయులకు అందరికి పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఉచితంగా ఇళ్ల పట్టాలను పంపినీ చేయాలని,జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జర్నలిస్టుల సంక్షేమ కమిటీలను ఏర్పాటు కోరుతూ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలను అందజేస్తామని తెలిపారు. అంతే కాకుండ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నిబంధనలకు కట్టుబడి శక్తి వంచన లేకుండా, అహర్నిశలు యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం నాకు రాష్ట్రస్థాయిలో పదవులు రావడానికి,నా వెన్నంటూ ఉండి నన్ను ముందుకు నడిపించిన జిల్లా ఏపీజీయూ సభ్యులు మరియు జిల్లా కమిటీ నాయకులే అని అందరికి పేరు పేరు పేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు.

# టీ కొట్టు వద్ద కిరాతకం.. బండరాయితో తల పగులగొట్టి నరమేధం!

**అర్ధరాత్రి ఇంతియాజ్ మర్డర్ మిస్టరీని ఛేదించిన వన్ టౌన్ ఖాకీలు**

**ముగ్గురు కరడుగట్టిన హంతకులు అరెస్ట్.. రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్, ఫోన్లు సీజ్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నడిరోడ్డుపై రక్తం ఏరులై పారింది.. అర్ధరాత్రి వేళ టీ తాగుతున్న వ్యక్తిపై కిరాతకులు రాబందుల్లా విరుచుకుపడ్డారు.. మొదట పిడిగుద్దులతో దాడి చేసి, ఆపై రాక్షసత్వంతో బండరాయితో తలను ఛిద్రం చేసి ప్రాణాలు తీశారు! కర్నూలు నగరంలో సంచలనం సృష్టించిన షేక్ ఇంతియాజ్ దారుణ హత్య కేసులో అసలు ముఠా గుట్టును వన్ టౌన్ పోలీసులు రట్టు చేశారు. పక్కా వ్యూహంతో వలపన్ని ముగ్గురు నిందితులను కటకటాల వెనక్కి నెట్టారు.

అర్ధరాత్రి ఏం జరిగింది?

ఈ నెల 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత (సుమారు ఒంటి గంటకు) మాసుం బాషా దర్గా సమీపంలోని టీ స్టాల్ వద్ద రక్తపాతం చోటుచేసుకుంది. అక్కడ నిలబడిన షేక్ ఇంతియాజ్‌పై నిందితులు షేక్ ఇమ్రాన్, మహమ్మద్ జవాద్, ఎస్.ఎం.డి. ఇర్ఫాజ్ పథకం ప్రకారం దాడికి తెగబడ్డారు. చాతిపై విచక్షణారహితంగా పిడిగుద్దులు గుద్ది నేలకూల్చడమే కాకుండా, అక్కడే ఉన్న భారీ బండరాయితో తలపై బలంగా మోదారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ ఇంతియాజ్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుతో వన్ టౌన్ పోలీసులు సరికొత్త దీపీూ చట్టం కింద సెక్షన్లు 103, 49 తీ/ష 3(5) కింద కేసు నమోదు చేశారు.

పోలీసుల వేట.. జొహరాపురంలో లాక్!

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఖూా ఆదేశాలతో రంగంలోకి దిగిన కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర నేతృత్వంలో వన్ టౌన్ సీఐ జి. మారుతి శంకర్, కోడుమూరు సీఐ ఎం. తబ్రేజ్ బృందాలు గాలింపు ముమ్మరం చేశాయి.

ఆగస్టు 17న మధ్యాహ్నం జొహరాపురం పక్కా మసీదు వద్ద మహమ్మద్ జవాద్, ఎస్.ఎం.డి. ఇర్ఫాజ్‌లను పట్టుకున్నారు.

అదే రోజు సాయంత్రం జొహరాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద ప్రధాన ముద్దాయి షేక్ ఇమ్రాన్‌ను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టయిన నిందితులు: షేక్ ఇమ్రాన్ (38) -- గనిగల్లీ, కర్నూలు టౌన్ మహమ్మద్ జవాద్ (25) -- వన్ టౌన్ ఏరియా, కర్నూలు టౌన్

ఎస్.ఎం.డి. ఇర్ఫాజ్ (27) -- మొగల్ పుర వీధి, కర్నూలు టౌన్ సీజ్ చేసిన వస్తువులు: నేరానికి వాడిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ (ఖూా40-ఈ-09803) 3 స్మార్ట్ మొబైల్ ఫోన్లు సెప్టెంబర్ 1 వరకు జ్యుడీషియల్ రిమాండ్

నిందితులను కర్నూలు జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి సెప్టెంబర్ 1, 2026 వరకు రిమాండ్ విధించింది. హత్య జరిగిన కొద్ది రోజుల్లోనే నిందితుల భరతం పట్టిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘనంగా ప్రశంసించారు.

# ఎమ్మిగనూరు లో ఘనంగా ఎపియుడబ్ల్యుజే 70 వ ఆవిర్భావ దినోత్సవం

**-హక్కుల సాధన, ప్రజాస్వామ్య పరిరక్షణ, పత్రికా స్వేచ్ఛ లక్ష్యం -70 వసంతాలు ఘన చరిత్ర**



ఎమ్మిగనూరు ,ఆగస్టు 17. పల్లె వెలుగు:ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యుజే) 70 వ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మిగనూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక సోమప్ప సర్కిల్ లో ఎపియుడబ్ల్యుజే తాలూకా అధ్యక్షుడు శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు హేమంత్ కుమార్ గౌడ్ జెండా ఆవిష్కరించారులి తాలూకా ప్రధాన కార్యదర్శి చిన్నఆకుల నాగరాజు, పట్టణ అధ్యక్షులు పరమేశ్వర,రాష్ట్ర సమితి సభ్యులు దేవేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బజారప్ప,ఉస్మాన్, న్యాయ సలహాదారుడు ఆశ్రఫ్ , జిల్లా ఉపాధ్యక్షులు బాష, నూర్ అహమ్మద్, సీనియర్ నాయకులు మగ్బుల్, బాబురాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వి రామక్రిష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం ఈరన్న, తాలూకా సహాయ కార్యదర్శి శివ సమక్షంలో జెండా ఆవిష్కరణ, ప్రభుత్వ ఆసుపత్రి లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అది నగేష్ చేతుల మీదుగా రోగులకు పండ్లు,పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన, ప్రజాస్వామ్య పరిరక్షణ, పత్రికా స్వేచ్ఛ లక్ష్యం గా పని చేస్తున్న ఎపియుడబ్ల్యుజే ఘన చరిత్ర ను స్మరించుకొడాలి. ఇంత ఘన చరిత్ర కలిగిన యూనియన్ లో ఉండటం గర్వంగా ఉంది. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజే నాయకులు ఆవుల శ్రీనివాసులు, అశోక్, కాకర్ల జగదీష్, కే నరసింహులు, బాలాజి, జి రవి కుమార్, వెంకటాపురం నాగరాజు, గాజుల వెంకటేష్, అనిల్, సి ఈరన్న, వి రవి కుమార్, మహేశ్వర రెడ్డి,కడివెళ్ల బాష, అబ్దుల్,ఎల్లయ్య ఆచారి, అంపయ్య.ఆచారి, ఎం రాజు, హరి,వీరయ్య, జాఫర్, ఇలియాష్, బనవాసి ఈరన్న, రవీంద్ర రెడ్డి, లక్ష్మన్న, ప్రసాద్, నాగభూషణం, మహానంది,నాగలదిన్నె ఈరన్న, రంగన్న పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా 'ఓర్వకల్లు డ్రోన్ సిటీ'

**ఓర్వకల్లులో డ్రోన్ కంపెనీల ప్రతినిధుల సదస్సులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**

- రూ.5 వేల కోట్ల పెట్టుబడులు.. 30 వేల మందికి ఉపాధి లక్ష్యం
- 2--3 ఏళ్లలో పూర్తిస్థాయి తయారీ యూనిట్లు ప్రారంభం
- టెస్టింగ్, అనుమతుల పర్యవేక్షణకు 3 నెలల గడువుతో ప్రత్యేక కమిటీ
- కర్నూలు విమానాశ్రయం నుంచి పైలట్ ట్రైనింగ్ అకాడమీలు, బెంగళూరుకు విమాన సర్వీసులు







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఓర్వకల్లును దేశంలోనే ప్రముఖ డ్రోన్ తయారీ, పరిశోధన, శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అడుగులు వేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం ఓర్వకల్లులో డ్రోన్ పరిశ్రమకు చెందిన సుమారు 150 మంది సీఈవోలు, సీఎక్స్ఓలు, పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

***డ్రోన్ సిటీ ప్రాజెక్టు ద్వారా కర్నూలు ప్రాంత పారిశ్రామిక రూపురేఖలు సమూలంగా మారనున్నాయని, రాబోయే రోజుల్లో దాదాపు రూ.5,000 కోట్ల పెట్టుబడులు రావడమే కాకుండా 5 వేల మందికి ప్రత్యక్షంగా, 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.***

సమగ్ర ఎకోసిస్టమ్‌తో 600 ఎకరాల్లో అభివృద్ధి డ్రోన్ సాంకేతికత భవిష్యత్ అవసరాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగానే గుర్తించి అమరావతి సమ్మిట్ ద్వారా పునాది వేశారని మంత్రి గుర్తుచేశారు. ఈ క్రమంలో ఓర్వకల్లులో 600 ఎకరాలను డ్రోన్ సిటీ కోసం కేటాయించినట్లు తెలిపారు. మొదటి దశలో కేటాయించిన 12 ప్లాట్లలో ఇప్పటికే 8 ప్లాట్లను (సుమారు 55 ఎకరాలు) వివిధ డ్రోన్ తయారీ సంస్థలకు అప్పగించామని, ప్రస్తుతం రూ.130 కోట్ల మేర పెట్టుబడులు ఖరారయ్యాయని వివరించారు. హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఉన్న ప్రముఖ సంస్థలు సైతం తమ కార్యకలాపాలను ఓర్వకల్లుకు విస్తరించేందుకు ముందుకొస్తున్నాయని చెప్పారు.

**టెస్టింగ్, ఎయిర్‌స్పేస్ అనుమతులకు ప్రత్యేక వ్యవస్థ**

డ్రోన్ల ఉత్పత్తి అనంతరం అవసరమైన టెస్టింగ్, శాండ్‌బాక్స్ వసతులు, వేగవంతమైన ఎయిర్‌స్పేస్ క్లియరెన్సుల కోసం పరిశ్రమ వర్గాలు చేసిన సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందని మంత్రి తెలిపారు. ఇందుకోసం కేంద్ర పౌర విమానయాన శాఖ అదనపు కార్యదర్శి పునీత్ కన్సల్ నేతృత్వంలో ఐ+జూా, ుజ× అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, 3 నెలల కాలపరిమితిలో సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు.

**గ్రామానికో డ్రోన్.. యువతకు విస్తృత అవకాశాలు**

వ్యవసాయం, విపత్తు నిర్వహణ, రక్షణ, వైద్య రంగాల్లో డ్రోన్ల ఆవశ్యకతను వివరిస్తూ.. దేశంలో ప్రతి గ్రామానికి కనీసం ఒక డ్రోన్ చొప్పున సుమారు 6 లక్షల డ్రోన్ల డిమాండ్ ఉండగా, ప్రస్తుతం 40 వేలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ భారీ అంతరాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్ల ుూ× పథకాన్ని అందిస్తోందన్నారు. స్థానిక యువతకు డ్రోన్ పైలట్ శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలను నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**కర్నూలు ఎయిర్‌పోర్టు విస్తరణ ఢ పైలట్ శిక్షణ**

కర్నూలు విమానాశ్రయం నుంచి త్వరలోనే బెంగళూరుకు విమాన సర్వీసులు ప్రారంభించే దిశగా కృషి చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఎయిర్‌పోర్టులో 'మెల్‌స్టార్', 'ఓరియంట్' సంస్థల ఆధ్వర్యంలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్ (ఖీూ) ఏర్పాటవుతున్నాయని, వీటి ద్వారా పైలట్ శిక్షణ అందుబాటులోకి వచ్చి స్థానిక వాణిజ్య, సేవా రంగాలు మరింత పుంజుకుంటాయని చెప్పారు. రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్ర'గా, దేశాన్ని 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దడంలో ఓర్వకల్లు డ్రోన్ సిటీ కీలక మైలురాయిగా నిలవనుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# బండి ఆత్మకూరులో డిప్యూటీ ఎంపీడీవో పోస్టు ఖాళీ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 18: బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో పోస్ట్ ఖాళీ ఏర్పడింది. దీనితో పాలనాపరంగా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీరు వీధిలైట్లు శానిటేషన్ తదితర అంశాలపై డిప్యూటీ ఎంపీడీవో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గతంలో ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న అన్నం పురుషోత్తం, విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యారు. ఈ కారణంగా జూన్ 10వ తేదీ నుండి పురుషోత్తం చెరువులో వెళ్లిపోయారు. ఆయన స్థానంలో ఇన్చార్జిని నియమించేందుకు 25 రోజుల సమయం పట్టింది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులో డిప్యూటీ ఎంపీడీవో గా ఉన్న చంద్రమౌళిని నియమిస్తూ జూలై రెండవ తేదీన జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు చంద్రమౌళి జూన్ మూడవ తేదీ నుండి ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలను చేపట్టారు. దీనికి తోడు మండలంలోని నారాయణపురం, చిన్నదేవలాపురం, లింగాపురం గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. డిప్యూటీ ఎంపీడీవో గా అనుభవం లేని చంద్రమౌళి ఎలాగోలా బాధ్యతలను నిర్వహిస్తున్న సందర్భంలో శిక్షణ రూపంలో ఆయనకు ఊరట లభించింది. ఈనెల 17 నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో జరిగే శిక్షణకు ఆయన వెళ్లిపోయారు. ప్రస్తుతం ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో గా ఎవరిని నియమిస్తారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. విధి నిర్వహణలో ఎంపీడీవో సహకారం లేకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ ఎంపీడీవోలు ఒత్తిడికి గురై కక్కలేక మింగలేక విధులు నిర్వహిస్తున్నారన్నది బహిరంగ రహస్యం. ప్రస్తుతం రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి గ్రామాలలో ఎస్సి ఎస్టి బీసీలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు బిజీగా ఉన్నారు. త్వరలో ఇందుకు సంబంధించి గ్రామ సభలు కూడా జరిగే అవకాశం ఉంది. వీటి నిర్వహణపై డిప్యూటీ ఎంపీడీవో పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పరిస్థితులలో ఇన్చార్జి ఎంపీడీవో లేకపోవడంతో, పరిపాలన ఏ విధంగా ముందుకు సాగుతుంది అన్నది చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఇన్చార్జిగా విధులను నిర్వహించేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదన్నది బహిరంగ రహస్యం. పని ఒత్తిడితోపాటు, రాజకీయ ఒత్తిడిలు కూడా అధికంగా ఉండటంతో ఇన్చార్జిగా పనిచేసేందుకు కొందరు కార్యదర్శులు అయిష్టత కనబరుస్తున్నారు. ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే ఇంచార్జి ఎంపీడీవోను నియమించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.

# బీసీ 34% రిజర్వేషన్ బిల్లు శాసన సభ లో కూటమి ప్రవేశ పెట్టాలి,

- సమతా సైనిక్ దళ్,,,,,
- ఏళ్ళ నాటి నుండి బీసీ ల పోరాటాలకు కూటమి ముగింపు ఇవ్వాలి-రంగయ్య,,,,,
- బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ పెంచాలి లేదంటే బీసీ ల గొంతుకై గళం విప్పుతాం,,,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 18 ఎమ్మిగనూరు నియోజకవర్గం లో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి రంగయ్య విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఈసారి అయినా బీసీ 34% రిజర్వేషన్ బిల్లు శాసన సభ లో ప్రవేశ పెట్టి ఆమోదం తెలపాలని తెలిపారు. ఏళ్ళ నాటి నుండి బీసీ లు పోరాటాలకు కూటమి ముగింపు ఇవ్వాలని అయన తెలిపారు. కూటమి అనుకుంటే చేయగలదు అని కేవలం బీసీ లను ఓట్ల మిషన్లు గా చూడద్దు అని బీసీ ల జనాభా ప్రతిపదికన చుస్తే జనాభా నిష్పత్తి సగానికి పైగా ఉన్నారని మరి గతం నుండి నేటి వరకు బీసీ ల రిజర్వేషన్ ఎన్నో ప్రభుత్వం లు మారిన పోరాటాలకు పరిమితం అయింది అని బీసీ ల బతుకులు మారలేదని అయన ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు లు సుప్రీం కోర్టులు ఆర్టికల్ 15(4),16(5)ప్రకారం 50% రిజర్వేషన్ మించకూడదు అని చట్టంలో ఉన్నప్పటికీ జుబొ 10% ఎలా ఇచ్చారని రంగయ్య ప్రశ్నించారు. జుబొ కి అడ్డురని చట్టం బీసీ ల రిజర్వేషన్ లకి ఎందుకు అడ్డు అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్రం అనుమతించిన లేకపోయినా తెలుగుదేశం పార్టీ తప్పకుండ రాజకీయం గా అయినా రాబోయే ఎన్నికలలో బీసీ లకు 34% అమలు చేయాలనీ రంగయ్య డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీ లు బ్యాక్ బోన్ అంటూ బీసీ లను రాజకీయ ఎదుగుదలను పూర్తి గా తొక్కివేసింది అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా ఇప్పుడు కూటమి కూడా బీసీ లను చిన్నచూపు చుస్తే బీసీ ల అగ్రహానికి గురికాక తప్పదు అని రంగయ్య హెచ్చరించారు. కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలు తక్కువైనా మొక్కజొన్న సాగు చేయొచ్చు.

**-వర్షాభావంలోనూ మంచి దిగుబడి.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్ :తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లోనూ మొక్కజొన్న సాగు చేపట్టి రైతులు మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు.



నంద్యాల, కర్నూలు జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపిక, సాగు పద్ధతుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మొక్కజొన్నకు సాధారణంగా 350 నుంచి 600 మి.మీ. వర్షపాతం అవసరమని, నీటి లభ్యతను బట్టి పంటను సాగు చేయవచ్చని పేర్కొన్నారు. ఎకరాకు 3 నుంచి 4 కిలోల విత్తనం, వరుసల మధ్య 45 సెం.మీ., మొక్కల మధ్య 15 సెం.మీ. దూరం పాటించాలని సూచించారు. విత్తిన 8 నుంచి 14 రోజుల్లో కలుపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

పంట కీలక దశల్లో నీటి లభ్యతను బట్టి సాగునీరు అందించాలని, ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని సూచించారు. పురుగులు, తెగుళ్లను ఎప్పటికప్పుడు గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో సరైన సాగు పద్ధతులు పాటిస్తే మొక్కజొన్నను ప్రత్యామ్నాయ పంటగా సాగు చేసి రైతులు ఆదాయం పెంచుకోవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా అభిషేకం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. తెలుగు పేటలోని శ్రీ ఘణ మద్దులేటి లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మూలమూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించారు.

అనంతరం ఉత్సవమూర్తికి అభిషేకం చేసి, వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త నులక చందనం బాలన్న అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలకు రూ.5 వేలు ఆర్థిక సహాయంగా అందించారు. మృతుని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీగా రూప్ కుమార్

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 18, పల్లె వెలుగుఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు గ్రేడ్1 సెక్రటరీగా కే రూప్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన





మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఉరవకొండ అనంతపురం తదితర ప్రాంతాల్లో గ్రేడు 2 కార్యదర్శిగా పనిచేశానని, గ్రేడు 1 కార్యదర్శిగా పదోన్నతిపై ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు జిల్లాలోని మంచి పేరు ఉందని ఈ ప్రాంతం వ్యవసాయకంగా అభివృద్ధి చెందిందన్నారు యార్డు అభివృద్ధి బాటలో ముందుందని గతంలో ఏ విధంగా జిల్లాలో పేరు ఉందో అలాగే అందరి సహాయ సహకారాలతో ముందుకు తీసుకు వెళ్లడానికి తమ వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, నరేష్, మధు శేఖర్, ఈస్వరావు, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోపవరంలో తాగునీరు వృధాను అరికట్టలేరా...?





**మూడు నెలలుగా పైప్ లైన్ లీకేజ్.. వృథాగా నీరు..**

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గోపవరం గ్రామంలో తాగునీటి వృధాను అరికట్టలేరా అంటూ పలువురు వాపోతున్నారు. నీరు వృధా అవుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులువిమర్శిస్తున్నారు.గ్రామంలోని ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ నుండి గత మూడు నెలల నుంచి తాగునీరు వృధాగా పోతుందని స్థానికులు తెలిపారు.పైపులైను లికేజ్ తో ఎల్లప్పుడూ నీరు పోతున్న అధికారులు ఎవరు పట్టించుకోవటం లేదని తెలిపారు. ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వృధా అవుతున్న నీటిని ఆపకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన అంటే ఇలానే ఉంటుందేమో అని కాలనీవాసులు చర్చించుకుంటున్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి లీక్లను గుర్తించి మరమ్మతులు చెప్పించాలని కోరుతున్నారు.



# మహానందిలో ఈనెల 21న సామూహిక వరలక్ష్మీ వ్రతం

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఈ నెల 21న సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు వేద పండితులు రవిశంకర అవధాని తెలిపారు. శ్రావణమాసం 2వ శుక్రవారం సందర్భంగా ఈవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో దాతలు నంద్యాల అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే భక్తులకు దేవస్థానం తరఫున పూజా ద్రవ్యాలతో పాటు, ముత్తైదు వాయనం ఇవ్వడం జరుగుతుందన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# పర్యాటకరంగ అభివృద్ధిలో డ్రైవర్ల పాత్ర కీలకం

- డ్రైవర్లకు శిక్షణగా ఉంటూ భక్తులను క్షేమంగా తీసుకెళ్లాలి
- ఎంపీడీవో నూర్జహాన్ బేగం

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 18, పల్లె వెలుగు పర్యాటక అభివృద్ధిలో డ్రైవర్లు పాత్ర కీలకమని



ఎంపీడీవో నూర్జహాన్ అభిప్రాయపడ్డారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న డ్రైవర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అహోబిలంకి రావాల్సినటువంటి యాత్రికులు ఆళ్లగడ్డకు ముందుగా వచ్చి యిక్కడ నుంచి అహోబిలం వెళుతుంటారన్నారు. ఈ క్రమంలో డ్రైవర్లు శిక్షణగా ఉంటూ భక్తులను క్షేమంగా తీసుకెళ్లాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. జస్వంత్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు, అలాగే పర్యాటక ప్రాంతాల్లో స్థానికంగా ఉన్నటువంటి వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న టాక్సీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు అహోబిలానికి వచ్చేటువంటి పర్యాటకులతో ఎలా ప్రవర్తించాలి వారికి అవసరమైనటువంటి సేవలను ఏ విధంగా అందించాలనేటువంటి అంశంపై తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, అలాగే టూరిజం హోటల్ మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తిమ్మప్ప భార్గవి శివరామకృష్ణులు అవగాహన కల్పించారు.

# జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 18 నంది పత్రిక విదేశాల్లో స్థిరపడాలనుకునే యువతకు** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సువర్ణావకాశం కల్పిస్తోంది. జర్మనీ జాబ్ ఆపర్చునిటీ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు జర్మనీ లో నర్సింగ్ ఉద్యోగాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి లోకమాన్ మంగళవారం ప్రకటన తెలిపారు. ఈ పథకం కింద విశాఖ, తిరుపతి, గుంటూరు కేంద్రాలలో అభ్యర్థులకు జర్మన్ భాషలో 2 లెవెల్వరకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. సుమారు 8 నుండి 10 నెలల పాటు సాగే ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఎంపికైన అభ్యర్థులు నెలకు రూ. 2,75,000 నుంచి రూ.3,30,000 వరకు ఆకర్షణీయమైన జీతం పొందే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనుకునే అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీసం బి.ఎస్సీ నర్సింగ్, ఏ.ఎన్.ఎం. లేదా జి.ఎన్. ఎం. విద్యార్హత కలిగి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే అధికారిక వెబ్సైట్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రోగ్రామ్కు సంబంధించిన పూర్తి వివరాల కోసం స్కిల్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ 8688594244 ఫోన్ నెంబరు ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత

## నషా ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన ర్యాలీ




**నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన ర్యాలీ**

రాజమహేంద్రవరం, ఆగస్టు 18 పల్లె వెలుగు విద్యార్థులు, ప్రజల్లో మాదకద్రవ్యాల హానికర ప్రభావాలపై అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ జాతీయ ప్రతిజ్ఞా దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, అదనపు వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ ఎం.ఎస్. రాజు ప్రారంభోపన్యాసం చేస్తూ "నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు " అని పేర్కొంటూ యువత మంచి నడవడిక కలిగి ఉండి, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, యువతే దేశానికి బలం అని పేర్కొన్నారు. విద్యాసంస్థలు, విద్యార్థులు ఈ మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించటంలో ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. మానసిక వైద్య విభాగాధిపతి డాక్టర్ అన్నపూర్ణ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ వి.వి. దుర్గాప్రసాద్, ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ మోహన్ చంద్రన్, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఎ. రమేష్ బాబు మాదకద్రవ్యాల వల్ల కలిగే తీవ్రమైన శారీరక, మానసిక, వైద్య-న్యాయపరమైన దుష్పరిణామాలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన ఈగిల్ ప్రత్యేక విభాగాలు, నార్కోటిక్స్ పోలీస్ టాస్క్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వి. సూర్య మోహన్ రావు పాల్గొని డ్రగ్స్ వద్దు బ్రో అని నినాదాలు ప్రజల్లోకి వెళ్లేలా నినదించారు. 1972 టోల్ ఫ్రీ నంబర్ వినియోగంపై ఉన్న అపోహలను తొలగిస్తూ మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే దుష్పరిణామాల పై రూపొందించిన పోస్టర్ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ క్రాంతిలాల్, కౌన్సిలర్ అభిశాలం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధ్యాపకులు, వైద్య, పారా మెడికల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమములో పాల్గొన్నారు

# భోగాపురం ఎయిర్పోర్ట్లో బీజేపీ జాతీయ అధ్యక్షులకు ఘన స్వాగతం

విశాఖపట్నం/భోగాపురం ఆగస్ట్18 పల్లె వెలుగు



విశాఖపట్నం పర్యటన నిమిత్తం విచ్చేసిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షులకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటనలో భాగంగా విమానా శ్రయానికి చేరుకున్న బీజేపీ జాతీయ అధ్యక్షులకు రాష్ట్ర పార్టీ శ్రేణులు మరియు కూటమి నాయకులు కలిసి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, బీజేపీ ఫ్లోర్ లీడర్, విశాఖ ఉత్తరం నియోజకవర్గ శాసనసభ్యులు పి. విష్ణుకుమార్ రాజు జాతీయ అధ్యక్షులకు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ ఉన్నత స్థాయి స్వాగత కార్యక్రమంలో పలువురు ప్రముఖ మంత్రులు, కేంద్ర నాయకులు మరియు కూటమి ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రి డా. డోలా బాలవీరాంజనేయ స్వామి, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ,తెలుగు దేశం పార్టీ (టీడీపీ) రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు (ఎంపీ) కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తదితర ప్రముఖ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ అధ్యక్షులకు తమ గౌరవాన్ని తెలిపారు. విమానాశ్రయం వద్ద కూటమి నాయకులందరూ కలిసి ఒకే వేదికపైకి వచ్చి స్వాగతం పలకడం విశేషంగా నిలిచింది. ఈ పర్యటన ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో రాజకీయంగా మరింత జోష్ నింపే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# బిక్కవోలు మండలం ఊలపల్లిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

అనపర్తిని యోజికవర్గ ప్రతినిధి,ఆగస్ట్18పల్లె




వెలుగు కర్రిదుర్గారెడ్డి,బిక్కవోలు:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్సీ ఏడీఏ ఎస్. జయరామలక్ష్మి, జిల్లా వ్యవసాయ కార్యాలయ టెక్నికల్ ఏవో కే. సూర్యరమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ జయరామలక్ష్మి మాట్లాడు తూ ఎల్నినో ప్రభావంతో నెలకొన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటను కాపాడుకునేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట సంరక్షణ చర్యలను వివరించారు. టెక్నికల్ ఏవో కే. సూర్యరమేష్ మాట్లాడుతూ పంటలకు నష్టం కలిగించే ఎలుకల జీవన విధానం, అవి పంటను ఏ విధంగా నష్టపరుస్తాయో రైతులకు వివరించారు. పొలాల్లో ఎలుకల ఉనికిని గుర్తించే విధానం, ఎలుకల బొరియలను గుర్తించడం, బ్రోమాడయోలోన్ 2 శాతం మందు మిశ్రమాన్ని తయారు చేసి బొరియల వద్ద వినియోగించే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు.బిక్కవోలు మండల వ్యవసాయ అధికారి జి. వాణి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి రైతు పంటల బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. పంటల బీమా ప్రీమియం చెల్లింపు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినందున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే ఆగస్టు 19న బిక్కవోలు మండలంలోని అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎలుకల మందు మిశ్రమాన్ని రైతులకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు మందు మిశ్రమాన్ని తీసుకుని సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఏఈవోలు కె. శ్రీనివాసు, కె.ఎం. భాస్కర్రెడ్డి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

--------------------------------

# అనపాల అంజనేయుల రెడ్డికి 'ప్రైడ్ ఆఫ్ ఇండియా--నేషనల్ అవార్డు

పిఠాపురం, ఆగస్ట్18పల్లె వెలుగు పిఠాపురం పట్టణానికి చెందిన ప్రముఖ




సామాజిక కార్యకర్త అనపాల అంజనేయులు రెడ్డికి 'ప్రైడ్ ఆఫ్ ఇండియా--నేషనల్ అవార్డు 2026' లభించింది.సామాజిక, ప్రజా సేవా రంగాల్లో విశేష సేవలు అందిస్తూ, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి, సేవా కార్యక్రమాలు, నాయకత్వాన్ని గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక పురస్కా రాన్ని ప్రదానం చేశారు.ఆగస్టు 13న హైదరాబాద్లోని తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. అనంతరం రాజమహేంద్రవరం లో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో పాన్ సోషల్ కల్చర్ అసోసియేష న్ వారి ఆధ్వర్యం లో అద్దంకి రాజా యోనా సమక్షం లో 'కళారత్న' డాక్టర్ కొండా నరసింహారావు, ఆంధ్రప్రదేశ్స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పీ చేతుల మీదుగా అనపాల అంజనేయులు రెడ్డికి అవార్డును అందజేశారు. పిఠాపురం కాకినాడ రూరల్ ప్రాంతానికి చెందిన అంజనేయులు రెడ్డి ప్లాస్టిక్ సామగ్రి విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. తన వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సేవకు వినియోగిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతిరోజూ తాగునీటి సేవలు అందిస్తూ ప్రజల అభినందనలు పొందుతున్నారు. తనకు వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని సమాజ సేవకు కేటాయిస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన పలు సంస్థలు గతంలోనూ వివిధ పురస్కారాలతో సత్కరించాయి. తాజాగా 'ప్రైడ్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు 2026' లభించడం పట్ల పలువురు సామాజిక సేవకులు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అంజనేయులు రెడ్డి, తనకు లభించిన ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు..

# గోకివాడ గ్రామంలో క్రీస్తు సంఘం లో ఉచిత వైద్య శిబిరం



పిఠాపురం, ఆగస్ట్18 పల్లె వెలుగు పిఠాపురం మండలం గోకివాడ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో వేమగిరి తరుణ్ తండ్రి కీ శే వేమగిరి లాజరు జ్ఞాపకార్థం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ ఉచిత వైద్య సేవలు జగ్గంపేటకు చెందిన ప్రసిద్ధ గౌతమీ నేత్రాలయం వారిచే ఉచితంగా కంటి పరీక్షలు మరియు మెడికవర్ హాస్పిటల్ ద్వారా షుగరుకి బీపీ కి అవసరమైన వారికి ఉచిత టెస్టులు చేయబడ్డాయి. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. మరియు పిల్లలకు కళ్లజోళ్లు అందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా ఆనందదాయకం అని , గోకివాడ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు ఎంతో తోడ్పాటును అందించడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మందికి పైగా టెస్టుల చేశారు. ఆపరేషన్ కొరకు 50 మందికి రిఫర్ చేశారు.20 మందికి చిన్న పిల్లలకి కళ్ళ జోళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు.వచ్చినా ప్రతి ఒక్కరికి కూడా ఉచితంగా మందులు చుక్కల మందులు ఉచితంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తెం బుజ్జి, వాసిరెడ్డి చిట్టిబాబు,గరగ మహేశ్వరరావు మాజీ సర్పంచ్ , గరగ వీరన్న మాజీ ఎంపీటీసీ , గరగ సత్యానందరావు మాజీసర్పంచ్ , వేమగిరి చిన్న నాగరాజు ఎంపీటీసీ , వేమగిరి తరుణ్, లోడ ఫిలిప్, లోడ జాన్ బాబు,వేమగిరి దావీదు, వేమగిరి సాల్మన్ , వేమగిరి కోర్నెలు
డా సాయికిరణ్ ఆప్టమ్స్, వరుపుల మహేష్ ఆప్టమ్స్, ఈశ్వర్, తేజ నర్సింగ్ గౌతమి ఐ హాస్పిటల్ జగ్గంపేట, మెడికవర్ కాకినాడ గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల నియామకం కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

తాళ్లరేవు, ఆగస్టు 18 పల్లె వెలుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని తాళ్లరేవు మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన బోధనా సిబ్బంది నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాశాఖాధికారులు ఏ మంగాయ్యమ్మ, ఎం ఉమా తెలిపారు. తాళ్లరేవు, పత్తిగొంది, నీలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోషల్ సబ్జెక్టు బోధించేందుకు, సుంకరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం బోధించేందుకు అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ వరకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులు 01.09.2026 నుండి 30.04.2027 వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, నెలకు రూ.12,000 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తగిన వివరాలతో నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

## కొబ్బరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అమరావతి, ఆగస్టు 18 పల్లె వెలుగు కోనసీమ కొబ్బరి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ ప్రాంతంలో కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటుకు కృషి




చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అసెంబ్లీ వేదికగా గళమెత్తారు. అసెంబ్లీలోని ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల యొక్క ప్రాధాన్యం రాష్ట్రమంతా తెలుసని అయితే, అక్కడే రైతులు సరైన ఆదాయం లేక నష్టపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కొబ్బరి తోటల పునరుద్ధరణకు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సహాయ సహకారాలు అందించాలని వ్యవసాయ శాఖా మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అచ్చెన్నాయుడుని ఎమ్మెల్యే బండారు కోరారు. కొబ్బరి ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. కొబ్బరి తోటలు ఉన్న రైతులు నిలదొక్కుకునేలాగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని పథకాలు తీసుకొచ్చిందని వృద్ధాప్య దశలో ఉన్న కొబ్బరి తోటల్లో కొత్త మొక్కలు నాటడానికి వ్యవసాయ శాఖ సహకారం అందిస్తుందని మంత్రి చెప్పారన్నారు. కొబ్బరి తోటల్లో మరిన్ని రకాల అంతర పంటల సాగుకు సహకారం అందించాలన్నారు. అలాగే కొబ్బరి ఉప ఉత్పత్తుల తయారీకి పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు

## ఆయుర్వేద రంగంలో చారిత్రాత్మక ప్రపంచ రికార్డు ! 548 మందికి ఉచిత వస్తి కర్మ చికిత్స

అనకాపల్లి, ఆగస్ట్18పల్లె వెలుగు ఆయుర్వేద రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టం



ఆవిష్కృతమైంది. చరక జయంతి ఉత్సవాల్లో భాగంగా 2026 ఆగస్టు 16 నుండి 18 వరకు అనకాపల్లి జిల్లా, కొడూరు గ్రామంలోని ఆరోగ్యధాత్రి ఆయుర్వేద రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో 548 మంది రోగులకు ఉచితంగా వస్తి కర్మ చికిత్స అందించారు. వస్తి కర్మతో పాటు విద్ధ కర్మ మరియు అగ్ని కర్మ వంటి ప్రత్యేక ఆయుర్వేద చికిత్సలను కూడా రోగులకు అందించారు. ఇంత పెద్ద సంఖ్యలో రోగులకు ఉచితంగా వస్తి కర్మ చికిత్స అందించడం ఆయుర్వేద చరిత్రలో ఒక విశిష్టమైన మరియు అపూర్వమైన ఘట్టంగా నిలిచింది. ఈఘనతను అధికారికంగా గుర్తించింది.సంస్థకు చెందిన భారతదేశ ముఖ్య అడ్జుడికేటర్ యతీష్ శుక్లా స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం, దీనిని నిర్వహిస్తున్న సంస్థలు మరియు కార్యక్రమం యొక్క విస్తృతిని సింగపూర్‌లోని తమ బృందం లోతుగా పరిశీలించి నట్లు ఆయన తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల పరిశీలన

రావికమతం: ఆగస్ట్18పల్లె వెలుగు ప్రతినిధి: 2026. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి మండలంలోని గొంప ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీవో మహేష్ మంగళవారం



పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహేష్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 18వ తేదీ నుంచి వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాలను గుర్తించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఎంపిక చేసిన అన్ని పోలింగ్ కేంద్రాలను ఈ నెల 21వ తేదీ వరకు పరిశీలించి, సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు పేర్కొన్నారు. తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఈ నెల 31వ తేదీన జిల్లా కలెక్టర్ ప్రకటిస్తారని, తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 7వ తేదీన ప్రకటించనున్నట్లు ఎంపీడీవో మహేష్ వెల్లడించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం ! కుప్పంలో ఘనంగా ఇంటింటి తెలుగుదేశం

కుప్పం, ఆగస్ట్ 18పల్లె వెలుగు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ఏకైక లక్ష్యంగా పనిచేస్తోందని స్థానిక టీడీపీ



నాయకులు స్పష్టం చేశారు.కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని క్లస్టర్--10 పరిధిలో గల 17, 18, 20, 23వ వార్డుల్లో "ఇంటింటి తెలుగుదేశం" కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డుల్లోని ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న విప్లవాత్మక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలను కరపత్రాల ద్వారా, ప్రత్యక్షంగా స్థానికులకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, 20వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఎస్. సోమశేఖర్, యూనిట్ ఇంచార్జ్ వేణు, బూత్ ఇంచార్జ్‌లు భారతి, లోకేష్, జాలు, కాసిం, గణేశ్, పార్టీ సీనియర్ నాయకులు హేమేష్, దేవ, గీతమ్మ, ప్రసాద్, కరుణతో పాటు పలువురు కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరికరేవుల గ్రామంలో యువతతో కనెక్ట్ యూత్ కార్యక్రమం

అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్ట్18పల్లె వెలుగు కర్రిదుర్గారెడ్డి అరికరేవుల:




జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అరికరేవుల గ్రామంలో ఈరోజు కనెక్ట్ యూత్" కార్యక్రమాన్ని బిక్కవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి చంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది యువత, గ్రామస్థులు పాల్గొన్నారు. యువతను పోలీస్ శాఖకు మరింత చేరువ చేయడం, వారి సమస్యలను తెలుసుకోవడం, చట్టాలు మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి చంద్ర కుమార్ యువతతో ముఖాముఖిగా మాట్లాడి వారి విద్య, ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై చర్చించారు. యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.అలాగే డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై యువతకుఅవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయు తంగావినియోగించాలని, తెలియని లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన అంశాలపై కూడా అవగాహన కల్పిస్తూ, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. గ్రామంలోశాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ప్రజలు, ముఖ్యంగా యువత సహకరించాలని ఎస్ఐ రవి చంద్ర కుమార్ కోరారు. యువత తమ ప్రతిభను సద్వినియోగం చేసుకొని సమాజఅభివృద్ధి లోభాగస్వాములు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా ఎంపికైన మద్దాల ను సన్మానించిన పెందుర్తి

సీతానగరం, ఆగస్ట్18పల్లె వెలుగు రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా నూతనంగా ఎంపికైన



తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలానికి చెందిన మద్దాల ఏసుపాదం, ఆయన సతీమణి కృష్ణకుమారి దంపతులకు స్థానిక జీవికె కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కన్వీనర్ పెందుర్తి వెంకటేష్ తనయుడు,రాజానగరం నియోజకవర్గ టిడిపి యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ముఖ్య అతిథులుగా హాజరై మద్దాల ఏసుపాదం దంపతులను దుశ్శాలువాతో,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రాజానగరం నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ మాట్లాడుతూ నాటక రంగానికి మద్దాల ఏసుపాదం అందించిన సేవలు అభినంద నీయమని కొనియాడారు. జనసేన పార్టీ అభివృద్ధికి ఏసుపాదం ఎంతో కష్టపడి పనిచేశారని,ఆయన పట్టుదల,కష్టపడే తత్వమే ఈ రోజు ఈ ఉన్నత పదవికి కారణమని పేర్కొన్నారు. ఏసుపాదం మాట్లాడు తూ తనపై నమ్మకంతో నాటక అకాడమీ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాటక రంగంతో పాటు నృత్యం, వివిధ సాంస్కృతిక కళల పరిరక్షణా అభివృద్ధికి తనవంతు శాయశక్తులా కృషి చేస్తానని,గ్రామీణ ప్రాంతాల్లోని కళాకారులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ అభినందన సభలో స్థానిక కూటమి నాయకులు, జనసైనికులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఏసుపాదం దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్టీల్ సిటీ ఆర్టీసీ డిపో మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బలిరెడ్డి సత్యనారాయణ

గాజువాక/అగనంపూడి, ఆగస్ట్ 18(పల్లె వెలుగు



కూర్మన్నపాలెం వద్ద ఉన్న విశాఖ స్టీల్ సిటీ ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీనివాసరావును ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం అగనంపూడి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పలు ఆర్టీసీ రవాణా సమస్యలపై డిపో మేనేజర్‌తో చర్చించారు గతం లో అగనంపూడి పునరావాస కాలనీ మీదుగా నడిచిన 76వ నంబర్ బస్సు సర్వీసు ప్రస్తుతం నిలిచిపోయిందని, దానిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. అగనంపూడి సెంటర్‌లో లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులతో బస్సు షెల్టర్ నిర్మించినప్పటికీ, అక్కడికి ఆర్టీసీ బస్సులు రావడం లేదని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఉదయం వేళల్లో కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు విధులకు వెళ్లే సమయంలో బస్సుల్లో తీవ్ర రద్దీ ఉంటోందని, స్టాపుల్లో బస్సులు ఆపకుండా వెళ్తున్నాయనితెలిపారు. ఈ సమస్య నివారణకు రద్దీ సమయాల్లో ఆర్టీసీ సిబ్బందిని (కంట్రోలర్లను) నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై డిఎం పి. శ్రీనివాసరావు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే ఆయా ప్రాంతాల్లో సమగ్ర సర్వే నిర్వహించి బస్సు సౌకర్యాల మెరుగుదలకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంగులూరు ఈశ్వరరావు, విశాఖ జిల్లా హ్యూమన్ రైట్స్ డిప్యూటీ సెక్రటరీ ఎస్. సుబ్రమణ్యం, కార్మిక నాయకులు పట్నాయక్, శనివాడ చిన్నారావులతో పాటు ఆర్టీసీ అధికారులు బి. రామకృష్ణ, బి. భాను, వెంకటేశ్వరరావు, శ్రీమతి డి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విశాఖలో ఐయూడబ్ల్యూజే కిమూడు జిల్లాల కార్యవర్గ ఎన్నికలు

- విశాఖ, అనకాపల్లి, ఏఎస్సార్ జిల్లాల నూతన కమిటీల ఎన్నికకు రంగం సిద్ధం
- శివాజీ పార్క్ వేదికగా ఉదయం 10 గంటల నుంచి ప్రక్రియ ప్రారంభం
- జర్నలిస్టులంతా తరలిరావాలని రాష్ట్ర కమిటీ పిలుపు

విశాఖపట్నం, ఆగస్ట్18 (పల్లె వెలుగు ): జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన మరియు వృత్తిపరమైన ఎదుగుదలే లక్ష్యంగాపనిచేస్తున్న ఇండిపెండెంట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ పరిధిలోని మూడు జిల్లాల నూతన కార్యవర్గ ఎన్నికలు నేడు (ఆగస్టు 19, బుధవారం) అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరగనున్నాయి. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు (ఏఎస్సార్) జిల్లాల నూతన కమిటీలను ఎన్నుకునేందు కు సర్వం సిద్ధం చేశారు. విశాఖపట్నం ఇసుకతోట సమీపంలోని ఉమెన్స్ కాలేజ్ పక్కన ఉన్న శివాజీ పార్క్ వేదికగా ఈ ఎన్నికల సమావేశం జరగనుంది. ఉదయం 10:00 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ మరియు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతాయి.ఈ సందర్భం గా రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... జర్నలిజం రంగంలో రోజురోజుకూ ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు, క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరుల హక్కులను కాపాడుకునేందుకు బలమైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల ఆరోగ్య బీమా, అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు మరియు సంక్షేమ పథకాల అమలు కోసం నూతన కమిటీలు నిరంతరం పోరాడాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా విభాగానికి చెందిన ప్రతినిధులు ఈ ఎన్నికల్లో భాగస్వామ్యం కానున్నారు. మూడు జిల్లాలకు సంబంధించి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మరియు కార్యవర్గ సభ్యుల ఎంపిక పారదర్శకంగా జరగనుంది.ఎన్నికల అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృత స్థాయి చర్చ నిర్వహించనున్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల నుండి వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ కోరింది. ఇతర వివరాలు లేదా సమాచారం కోసం ఫోన్ 984804**** నంబరును సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## కోటలోనే గురుకుల పాఠశాలను కొనసాగించాలి



కుప్పం, ఆగస్ట్18(పల్లె వెలుగు దినపత్రిక): కోటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను అదే ప్రాంతంలో కొనసాగించాలని గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునీల్‌కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. సుమారు 600 మంది నిరుపేద విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాలను తరలిస్తే విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. తప్పనిసరిగా తరలించాల్సి వస్తే చిల్లకూరు మండలం వరగలిలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి పునరాలోచిస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com